క్లుప్తంగా

నేడు రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం

వరంగల్ స్పోర్ట్స్: వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ (జేఎస్ఎస్) ఆధ్వర్యంలో సుబేదారిలోని రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెల సుదర్శన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం ప్రతీఏటా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. నగరంలోని యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.

సరితకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని గణిత విభాగం పరిశోధకురాలు గొరవేణి సరితకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. మార్కోవ్ ప్రాసెస్ ఇన్ రెలియబిలిటీ మోడల్స్ – ఫర్మార్మెన్స్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి సరితకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుమలాదేవి పర్యవేక్షణలో సరిత తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ఆర్టీసీ ప్రస్తుత పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

వరంగల్: ఆర్టీసీ ప్రస్తుత పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణలోనే అతిపెద్ద రెండవ ప్రభుత్వ సంస్థగా కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత, ఫలాలను ఇవ్వాలని పేర్కొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



హసన్‌పర్తి: వరద బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన బాధితులకు రైస్ లవ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం బియ్యం పంపిణీ చేశారు. హసన్‌పర్తి మండలం సీతంపేట, పెంబర్తి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రశంసించారు. రైస్ లవ్ స్వచ్ఛం సంస్థ నిర్వాహకుడు కొనిపుల్లా పిలిపుల్లా సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వంద కుటుంబాలకు 20కిలోల చొప్పున బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ గోపి, సర్పంచ్ శరత్, పూల, స్థానికులు చాతళ్ల సదానంద, చాతళ్ల వేణుగోపాల్, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

కాశిబుగ్గ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాల్లో ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్లు మండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య తెలిపారు. ఏసీరెడ్డినగర్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పాటలు, ఉపన్యాసం, మత సామరస్యం, ఏకపాత్రాభినయం, డాన్స్, నాటికలు, తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈనెల 11న ఫోర్ట్ రోడ్డులోని రోటరీ క్లబ్ ప్రాంగణంలో పోటీలు జరగనున్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 91107 29189, 99893 94612, 97057 29986 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

హసన్‌పర్తి: అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ వెంకట్రామ్ సూచించారు. బాలల అక్రమ రవాణాపై హసన్‌పర్తి మండలం ముచ్చర్ల శివారులోని మిలీనియం పాఠశాలలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపెల్లి సదర్శన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సాంఘిక సేవా సమితి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, షీటీం ఎస్సై కుమారస్వామి, పాఠశాల డైరెక్టర్లు ఫాదర్ జోయల్ క్లిమెట్, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

హన్మకొండ చౌరస్తా: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 4, 8, 10వ డివిజన్లకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 50మంది యువకులు డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వారికి రాఘవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రేవల్లె శ్రీనాథ్, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

వరంగల్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని, ఈనెల 9, 10వ తేదీల్లో కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. ములుగురోడ్డు సమీపంలోని హనుమాన్ జంక్షన్ వద్ద సామిల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద మహాధర్నాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గాలను కేంద్రం విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దామెర కృష్ణ, ఎం.రవి, యాకుబ్, అశోక్, యోగానంద చారి, కొమురయ్య,



వరంగల్: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మధు, రాజలింగం, సత్తార్, తిరుపతి పాల్గొన్నారు.

మహా ధర్నాలను జయప్రదం చేయండి

వరంగల్ చౌరస్తా: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న మహా ధర్నాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ కోరారు. వరంగల్ సీకేఎం ఆస్పత్రి ఆవరణలో మహాధర్నా వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో 44 రకాల కార్మిక చట్టాల్లో 29 చట్టాలను సమూలంగా మార్చివేసి నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వాలని సూచించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దామెర కృష్ణ, ఎండీ.యాకుబ్, జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పుల రవి, హాస్పిటల్ యూనియన్ కార్యదర్శి నాగవల్లి శంకర్, వీరన్న వరప్రసాద్, వాణి పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 31 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతుగా సీఐటీయూ, టీఎమ్మార్పీఎస్, హనుమకొండ జిల్లా మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో హనుమకొండలోని బీఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం ధర్నా చేశారు. మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు యాస బాబు, టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక



ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, మున్సిపల్ జేఏసీ నాయకుడు వేల్పుల ధర్మరాజు, ఆయా సంఘాల నాయకులు రఘు, మూర్తిరాజు, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన పాలకులు



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

వరంగల్ చౌరస్తా: గత ఎన్నికల హామీలను విస్మరించి మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్న పాలకుల తీరు సిగ్గుచేటని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపులో భాగంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆగస్టు 7వ తేదీన జరగనున్న ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. వరంగల్ అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. సమావేశంలో ఏఐసీటీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్, బీఎల్ఎఫ్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ అయితం నాగేష్, ఏఐఎఫ్‌డీవై నగర బాధ్యుడు గోరంటాల శరత్ బాబు, పరిమళ గోవర్ధన్, రాజు పాల్గొన్నారు.

నియామకం

ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రచార కార్యదర్శిగా సదానందం



హసన్‌పర్తి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రచార కార్యదర్శిగా హసన్‌పర్తి మండలం అర్వపల్లికి చెందిన బయ్యగోని సదానందం నియమితులయ్యారు. ఈమేరకు ఫోరం జిల్లా అధ్యక్షుడు బాషబోయిన రవీందర్ యాదవ్ శనివారం ప్రకటించారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా కోశాధికారిగా రవి



హన్మకొండ చౌరస్తా: ముదిరాజ్ మహాసభ హనుమకొండ జిల్లా కోశాధికారిగా 9వ డివిజన్ గణేష్‌నగర్‌కు చెందిన కోరబోయిన రవి నియమితులయ్యారు. ఈమేరకు హనుమకొండలోని మహాసభ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బయ్య స్వామి, రజినీకాంత్ చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని రవి అందుకున్నారు.

కాజీపేట రజక సంఘం ఎన్నిక

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీ ప్రభుత్వ కమ్యూనిటీ హాల్‌లో పట్టణ రజక సంఘం విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా నార్లగిరి రమేష్, అధ్యక్షుడిగా నాగెళ్లి సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా పీ.సదానందం, మహిళా కార్యదర్శిగా రాచర్ల స్వరూప, ప్రధాన కార్యదర్శిగా పీ.అనిల్, కోశాధికారిగా నైనాల భిక్షపతి ఎన్నికయ్యారు.

సంక్షేమ హాస్టళ్లలో అరకొర సౌకర్యాలు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యారణ్యపురి: గిరిజన సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీఎస్ఎఫ్, ఎల్‌హెచ్‌పీఎస్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని గిరిజన సంక్షేమ అధికారి ప్రమీలకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్ల వేతనాలు గత ఆరునెలల నుంచి విడుదల చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు వెంకన్న, ప్రశాంత్, వినయ్, రవీందర్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

హన్మకొండ: ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు ఎంసెట్‌లో ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ 22మంది బీసీ ఎమ్మెల్యేలకు లేఖ రాసినట్లు ఆయన చెప్పారు. బీసీ ఎమ్మెల్యేలకు రాసిన లేఖను హనుమకొండలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు ఎంసెట్‌లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా కేవలం రూ.35 వేలు చెల్లించడం వలన



లేఖ విడుదల చేస్తున్న శేషు

విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఆర్థికభారం ఎక్కువవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుబంధు, దళితబంధుపై లేని ఆంక్షలు చదువుకునే బీసీ విద్యార్థులపై ఎందుకని ప్రశ్నించారు.

కూల్చితే స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించాలి

వరంగల్ అర్బన్: గొర్రెకుంట ప్రధాన రహదారి వెడల్పులో భాగంగా స్థలాలు, ఇళ్లు కోల్పోతున్నామని గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయం ఎదుట స్థానికులు శనివారం నిరసన తెలిపారు. ఇళ్లు కూల్చితే స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ బల్దియా ఇన్‌చార్జ్ అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలెపాక సుమన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండేటి కొమురరెడ్డి, 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగొండ



నిరసన తెలుపుతున్న బాధితులు

ప్రవీణ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు ల్యాదల్ల రాజు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఆనందం, చిన్ని, ల్యాదల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

13న 'చలో కోరుట్ల రాజకీయ యుద్ధభేరి'



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

రామన్నపేట: దామాషా పద్ధతిన పద్మశాలి కుల బాంధవులకు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న కోరుట్లలో తలపెట్టిన రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని వరంగల్ పద్మశాలి కుల బాంధవులు డిమాండ్ చేశారు. వరంగల్ కొత్తవాడ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ సంఘం భవనంలో బాల్నె శరత్ ఆధ్వర్యంలో రాజకీయ యుద్ధభేరి వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు రామా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో పద్మశాలీలకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం లేదని వాపోయారు.

తహసీల్దార్లకు సన్మానం

వరంగల్: వరంగల్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ.ఇక్బాల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్, విద్యార్థి సంఘం నాయకులు హకీంనవీద్, జన్ను భాస్కర్, రవీందర్, సందెల లాజర్, జగన్నాథచారి, యాకూబ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి తహసీల్దార్‌కు అభినందన

హసన్‌పర్తి: హసన్‌పర్తి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చల్లా ప్రసాద్‌ను బీఆర్ఎస్ నేతలు శనివారం కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు బొకే అందించి సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్లు నాగరాజు, బోడ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంల ఆందోళన



నినాదాలు చేస్తున్న ఏఎన్ఎంలు, నాయకులు

కాజీపేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.భిక్షపతి డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంలతో కలిసి శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం పోరాటం చేస్తున్న కార్మికులపై రోజురోజుకూ నిర్బంధం పెరగడం బాధాకరమని వాపోయారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా, విజయ, వనజ, స్వరూప, లక్ష్మి, రజిత, పూమాదేవి, మంజుల, దేవయాని, స్వర్ణలత పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కాజీపేట రూరల్: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని కాజీపేట ట్రాఫిక్ సీఐ సుజాత సూచించారు. కాజీపేట ఫాతిమానగర్ సెయింట్ గ్యాబ్రియల్స్ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని పాటిశెట్టి, ఉపాధ్యాయులు ఉమారాణి, మేరి మ్యాగ్నోలిన్, ప్రైమరీ ఇన్‌చార్జ్ ఎం.రఘునాథ్, బ్రదర్ స్లీవారెడ్డి, పీఈటీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలి

కాజీపేట రూరల్: రైల్వేశాఖలో ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఆల్ ఇండియా రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ బీ.వీరన్న డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే ఎస్సీ, ఎస్టీ కార్యాలయంలో రైల్వే డ్రైవర్లు, అసిస్టెంట్ డ్రైవర్ల ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలుపై శనివారం రాత్రి సమావేశం నిర్వహించారు. లోకోపైలట్, గూడ్స్ ప్రమోషన్లలో రిజర్వేషన్ పాటించేలా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే ఎస్సీ, ఎస్టీ



సమావేశంలో లోకోపైలట్లు, అసిస్టెంట్ లోకోపైలట్లు

లోకోరన్నింగ్ బ్రాంచీ నాయకులు మురళీకృష్ణ, నారాయణ, నరేష్, నాయక్, శ్యామ్‌లాల్ మీనా, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

స్పీకర్‌ను కలిసిన టీఎన్‌జీవోస్ నాయకులు



కాజీపేట: రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. అలాగే, ఉద్యోగ సంఘం నాయకులతో పాటు ఎక్సైజ్, క్రీడా టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిశారు. కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, శ్యాంసుందర్, రామునాయక్, లక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు.

ముంపు బాధితులకు బియ్యం పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ 39వ డివిజన్ శాకరాసికుంటలో బీజేపీ నేత డాక్టర్ వన్నాల వెంకటరమణ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ముంపు బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముంపునకు గురైన 60కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదాసి రాజు, ముంద్రాతి వెంకన్న, మాచర్ల రవీందర్, కారంపూడి ఉమేష్, గోవింద్‌సింగ్, రజనీష్, మల్లికార్జున్, వన్నాల వెంకన్న పాల్గొన్నారు.

సప్త నది జలాలతో అభిషేకం

కాజీపేట: కాజీపేటలోని శ్వేతార్క ఆలయంలో స్వామి వారికి శనివారం రాత్రి సప్త నది జలాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో భక్తులు సమర్పించిన నది జలాలను సహస్ర ధారాలతో అభిషేకాలు జరిపించారు. కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఆలయ ఇన్‌చార్జ్ గంగుల రాజిరెడ్డి, రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప సభను విజయవంతం చేయాలి

కాశిబుగ్గ: ఆగస్టు రెండోవారంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ఇన్‌చార్జ్ పల్లె ఉదయ్ పిలుపునిచ్చారు. లేబర్‌కాలనీలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో మాదిగ ఉద్యోగులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆనంద్, యుగేందర్, సాంబయ్య, సరిత, విజయకుమారి, అమృతమ్మ, రేఖ, సునీత పాల్గొన్నారు.

వేయి మొక్కలు నాటించడం అభినందనీయం

హసన్‌పర్తి: ప్రతీఏటా పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో వేయి మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రశంసించారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత పాఠశాలలో హరిత హారం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామకృష్ణరాజుతో కలిసి కార్పొరేటర్ శివకుమార్ మొక్కలు పంపిణీ చేశారు.

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

వరంగల్ క్రైం: కాకతీయ యూనివర్సిటీ క్రాస్ వద్ద ఆటోలో మరిచిపోయిన బ్యాగును టెక్నాలజీ ద్వారా కమాండ్ కంట్రోల్ పోలీసులు వెతికి పట్టుకొని బాధితురాలికి అప్పగించారు. శనివారం ఉదయం చింతలపల్లి గ్రామానికి చెందిన శ్రీజ అనే విద్యార్థిని వరంగల్ వెంకట్రామ టాకీస్ వద్ద ఆటో ఎక్కి కేయూ క్రాస్ వద్ద బ్యాగ్‌ను ఆటోలోనే మరిచి దిగిపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆటోను గుర్తించి శ్రీజకు బ్యాగు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డు వాల్‌మార్ట్ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ రంగశాయిపేట, శంభుపేట ప్రాంతానికి చెందిన కొండ రమేష్ (55) వరంగల్‌కు వ్యక్తిగత పనిమీద వెళ్లి శనివారం సాయంత్రం తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో ఫోర్ట్‌రోడ్డు వాల్‌మార్ట్ సమీపంలో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డుపై పడిపోగా, తలకు బలమైన గాయాలయ్యాయి.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

ఎంజీఎం: జమ్మికుంటకు చెందిన బొమ్మిశెట్టి లక్ష్మి (47) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఇంతెజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ముషికె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మి కూతురు మౌనిక.. దేశాయిపేటలో తన భర్త ఐతు రాజుతో కలిసి నివాసముంటోంది. తన తల్లి లక్ష్మిని శుక్రవారం తన వాహనంపై పోచమ్మమైదాన్ నుంచి మౌనిక తీసుకువెళ్తున్న క్రమంలో ఫిల్టర్ బెడ్ వద్ద అదుపు తప్పిపోయారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయాలపాలైన లక్ష్మిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మధ్యాహ్నం లక్ష్మి మృతి చెందింది. మృతురాలి కుమార్తె మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కేయూ బాటనీ రిటైర్డ్ ప్రొఫెసర్ బహదూర్ మృతి

కేయూ క్యాంపస్: కేయూ బాటనీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ బీర్ బహదూర్ (85) అనారోగ్యంతో హైదరాబాద్‌లో శనివారం మరణించారు.

పాన్ షాపులో చోరీ

హసన్‌పర్తి: కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధి ఎర్రగట్టు క్రాస్ వద్ద ఓ పాన్ షాపులో చోరీ జరిగింది. ఈమేరకు శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం హనుమకొండకు చెందిన ఖాజా.. పాన్‌షాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి షాపు బంద్ చేసి ఇంటికి వెళ్లాడు. మరునాడు ఉదయం తాళాలు ధ్వంసం చేసి కనిపించాయి. అందులోని సుమారు రూ.80వేలు విలువైన సామానును చోరీకి గురైనట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

తల్లీ కూతురు అదృశ్యం

గీసుకొండ : 16వ డివిజన్ గరీబ్‌నగర్‌కు చెందిన లిఖిత తన ఏడాదిన్నర కూతురితో అదృశ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. గరీబ్‌నగర్‌కు చెందిన కాశబోయిన నర్సింహస్వామి కూతురు లిఖితకు గతంలో పెళ్లి కాగా విడాకులు తీసుకుంది. కొత్తగూడెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం అశోక్‌తో ప్రేమలో పడి అతడిని వివాహం చేసుకుంది. ఆమెకు రికిత అనే కూతురు జన్మించింది. కాగా, లిఖిత కూతురిని తీసుకుని ఈనెల 3న ఇంటి నుంచి వెళ్లిపోయింది.

'రాము' ఆశయాలను కొనసాగిద్దాం

కాజీపేట అర్బన్: తెలంగాణ జన వేదిక వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తక్కళ్లపల్లి రాము ఆశయాలను కొనసాగిద్దామని మాజీ మంత్రి టీ.పురుషోత్తమరావు తెలిపారు. హనుమకొండ హంటర్‌రోడ్డులోని తెలంగాణ జన వేదిక కార్యాలయంలో రాము ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పురుషోత్తమరావు మాట్లాడుతూ తెలంగాణ జన వేదికను ఏర్పాటు చేసి పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడిన రాము సేవలు మరువలేనివని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు



రాముకు నివాళులర్పిస్తున్న ప్రముఖులు

యూనివర్సిటీ రిజిస్ట్రార్ భట్టు రమేష్, డాక్టర్ కొట్టె భాస్కర్, మనోజ్‌రెడ్డి, రాజన్న, కొమురయ్య, నాగరాజు, శ్రీనివాస్, సంపత్, మధు, స్వామి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేందర్ జన్మదిన వేడుకలు

కాశిబుగ్గ: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జన్మదిన వేడుకలను 18, 19, 20, 35వ డివిజన్లలో బీఆర్ఎస్ నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. కాశిబుగ్గలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు గోరంటల మనోహర్, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, వేముల నాగరాజు, క్యాతం రంజిత్, సిలువేరు పవన్, ఈటల ఉమామహేందర్, మర్రి చందర్, నూకల రాణి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు